


నవభూమి హైదరాబాద్

30 జూన్,2025 సోమవారం|పేజిలు:12

www.epaper.navabhoomi.in




# సీఎం రేవంత్ సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఫైర్
- కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన
- కాలనీలో ఇప్పటివరకు జరిగిన పనులను, ఇంకా జరగవలసిన పనులను పర్యవేక్షణ
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఘనంగా సత్కరించిన కాలనీవాసులు

**మహేశ్వరం జూన్ 29 నవభూమి ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా సంక్షేమం కన్నా రాజకీయం ముఖ్యమై పోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితా ఇందిరా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కాలనీ వాసులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. కాలనీలో ఇప్పటివరకు జరిగిన పనులను, ఇంకా జరగవలసిన పనులను పర్యవేక్షించారు. కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు అంత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే గ్రీన్ రిచ్ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించడం జరిగిందని కాలనీవాసులు కొనియాడారు. ముంపు సమస్యను, రోడ్ల సమస్యలు సబితా ఇంద్రారెడ్డి ద్వారానే పరిష్కరించబడ్డాయని కాలనీవాసులు ఘంటాపరంగా చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెండింగ్ పనుల ను తక్షణమే పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లకు ఆమె సూచనలు చేశారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయో అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ఒక కాలనీ ప్రగతిశీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం అన్నారు. అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రణాళిక అంటూ లేదన్నారు. పాలన వ్యవస్థ అంత కుంటుపడిందన్నారు. అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చి రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రజా సమస్యల పరిష్కారం ప్రశ్నార్థకంగా మారిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేయవలసిన పాలకవర్గం పనిచేస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత అభివృద్ధిపై దృష్టి సాధించాలి తప్ప రాజకీయాలపై దృష్టి సారించడం కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధికీ వ్యూహాత్మక విధానాలు కీలకం అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ప్లానింగ్ అనేది లేదన్నారు.ఇష్టం వచ్చినట్లు పరిపాలన సాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కాండవ కప్పుకున్న వాళ్లకేనా? ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికే వర్తిస్తోందా? అర్హులైన పేదలను ఎందుకు విస్మరిస్తున్నారని ఆమె మండిపడ్డారు. అధికారులు అధికారికంగా పని చేయకుండా రాజకీయ నేతల మాటలు విని విధులు నిర్వహిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. అధికార నేతల మాటలు వింటేనే ఈ ప్రాంతంలో పనిచేయవలసిన దుస్థితి వచ్చిందన్నారు. అధికారులను నిత్యం వేధిస్తున్నట్లు సమాచారం వస్తుందన్నారు. నిజమైన లబ్ధిదారుల జాబితాలు పక్కన పడేసి అధికార పార్టీ నేతలకు అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చుడేనా అని ఆమె ప్రశ్నించారు. పేద ప్రజలను విస్మరించి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కాంగ్రెస్ కార్డు ఒక కప్పుకున్న వాళ్లకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికారులలో మార్పు రాకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# మరో అల్పపీడనం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** నైరుతి రుతుపవనాలు దేశమంతా విస్తరించాయి. తెలుగు రాష్ట్రాల్లో మబ్బులు కమ్మేశాయి. దీంతోపాటు.. అరేబియా సముద్రంలో.. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాలు కొనసాగుతుండడంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఉత్తరబంగాళాఖాతం, ఆనుకునిఉన్న బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.. దీని ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని. దీని ప్రభావంతో ఆదివారం తెలంగాణలోని 19 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# ఘనంగా గోల్కొండ బోనాల జాతర

- తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలు
- చారిత్రాత్మక గోల్కొండ కోటలో బోనాల సమర్పణ ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. చారిత్రాత్మక గోల్కొండ కోటలో బోనాల సమర్పణ ప్రారంభమయ్యాయి. దీంతో ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

**భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు..**

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోతురాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గోల్కొండలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి ఆషాడ మాస బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల జాతర మొదలైంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి.

**లష్కర్ బోనాల జాతరకు అంకురార్పణ..**

కాగా తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల జాతరకు ఆదివారం అంకురార్పణ జరగనుంది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ బోనాల జాతరలో తొలి ఘట్టమైన అమ్మవారి ఘటం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ ఫ్యామిలీ ట్రస్టు చైర్మన్ సురిటి రామేశ్వర్, కామేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి ఆభరణాలను అప్పగించడం ద్వారా ఘటం ఎదుర్కోలు ప్రారంభమవుతుందన్నారు. వచ్చే నెల 13వ తేదీన బోనాలు జరుగుతాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి,



పూజలు చేస్తారని వారు తెలిపారు. 14న ఉదయం 8.30 గంటలకు రంగం (భవిష్యవాణి) కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

**ఉప్పల్ పోచమ్మ తల్లికి తొలి బోనం, భారీగా తరలివచ్చిన మహిళలు**

రామంతాపూర్- షాఢ మాసం కావడంతో హైదరాబాద్ నగరంలో బోనాల సందడి మొదలైంది. ఉప్పల్ పోచమ్మ అమ్మవారికి ఆదివారం కుమ్మరులు తొలి బోనం సమర్పించారు. ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఉప్పల్ కుమ్మరి సంఘం పెద్దలతో కలిసి పోచమ్మ తల్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కార్పోరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఉప్పల్ కుమ్మర్లు పోచమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం ఒక ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. అయితే.. ప్రతి సంవత్సరం వీళ్లు మొదటి బోనాన్ని గోల్కొండలోని జగదాంబికకు సమర్పించే వారిని, కానీ ఈ సంవత్సరం నుండి ఉప్పల్‌లోని పోచమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు కార్పొరేటర్ తెలిపారు.

పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో పోచమ్మ తల్లి బోనం వేడుక ఆద్యంత సందడిగా, సంబురంగా సాగింది. ఈ కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ, గుమిడెల్లి మల్లేష్, గుమిడెల్లి యాదయ్య భాస్కర్, బుల్లెట్ కృష్ణ, గుమిడెల్లి రాజు, గుమిడేలి మహేష్, పొట్లూరి కృష్ణ, పొట్లూరి వెంకటేష్, పొట్లూరి శ్రీనివాస్, మహేష్, సదాసాయి భిక్షపతి, గుమిడేలి శ్రీనివాస్, గుమిడెల్లి అశోక్, నర్సింహ, మశెట్టి రాఘవేంద్ర, సాయి, రవి, ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బింగి శ్రీనివాస్, మార్క శ్రీనివాస్, బాలకృష్ణ గౌడ్, గణేష్, శ్యామ్, నర్సింగ్ నేత కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.


పరిశ్రమల శాఖపైన సీఎం నివాసంలో సమీక్ష 6

## పటాన్ చెరులో జూలై 21న బోనాల పండుగ



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి** ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలను పటాన్ చెరు పట్టణంలో జులై 21వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై ఆదివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 21వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో.. ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు

## మెదక్ ఎంపిని పరామర్శించిన పటాన్‌చెరు శాసనసభ్యులు



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు

## మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాట



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటేల్‌గూడ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధికి ఇలాంటి వసతులు ఎంతో అవసరం. ప్రజలు కలసిమెలసి ఉండేందుకు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ హాల్ ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు వచ్చిన

# యువకుడు హోటల్ గదిలో మృతి

■ ఆకస్మిక మృతిపై కుటుంబ సభ్యుల అనుమానాలు

**కూకట్‌పల్లి, జూన్ 28 (నవభూమి ప్రతినిధి):** ఉద్యోగాన్వేషణలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన యువకుడు మృతి చెందిన ఘటన కే బి హెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ సమీపంలోని హోటల్‌లో శుక్రవారం అర్ధరాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం వెలిమెల గ్రామానికి చెందిన కల్వగడ్డ జంగయ్య, రైతు. ఆయన పెద్ద కుమారుడు కల్వగడ్డ సాయికిరణ్ (32) గత కొన్ని నెలలుగా ఉద్యోగం లేక ఇంట్లోనే ఉన్నాడు. 2022లో వివాహం జరిగిన సాయికిరణ్‌కు ఓ కుమార్తె ఉంది. ఇటీవల కొత్తగా ఉద్యోగం కోసం హైదరాబాద్ పరిసరాల్లో వెతుకుతున్నాడు. హైదరాబాద్ వెళ్లి తిరిగి రాలేదు జూన్ 26వ తేదీ మధ్యాహ్నం ఉద్యోగానికి సంబంధించిన విషయం పైన హైదరాబాద్‌లో కలవాల్సిన ఉంది అని చెప్పి ఇంటినుంచి బయలుదేరిన సాయికిరణ్ అదే రోజు రాత్రి 8.30 గంటలకు ఫోన్ చేసి పని జరిగింది లేదు, రేపు వస్తాను అన్నాడు. అయితే, తర్వాతి రోజు (27వ తేదీ) అతని ఫోన్ (నంబరు: 7989985048) స్విచ్ఛాఫ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు లోనయ్యారు. అదే రోజు రాత్రి 11.45కి ఫోన్ మళ్లీ ఆన్‌లోకి వచ్చిందని చిన్న కుమారుడు మెసేజ్ అందుకున్నాడు. వెంటనే ఫోన్ చేసినా స్పందన లేకపోయింది.

**హోటల్ గదిలో మృతి...**

జూన్ 28వ ఉదయం 7 గంటలకు కూకట్‌పల్లి పోలీసులు జంగయ్యకు ఫోన్ చేసి ఆయన కుమారుడు సాయికిరణ్ హోటల్ శ్రీ సాయి గ్రాండ్ లగ్జరీ రూమ్స్, గది సంఖ్య 404లో మృతిచెందినట్లు తెలిపారు. అదే హోటల్ సిబ్బంది జూన్ 27 రాత్రి 11 గంటలకు డయల్ 100కు ఫోన్ చేసి రూమ్ 404లో ఉండే అతిథి చెక్‌ఔట్ టైమ్ ముగిసినా తలుపు తట్టినా స్పందించడంలేదు అని చెప్పారు. పోలీసులు హోటల్‌కు చేరుకుని తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లగా, బెడ్‌పై సాయికిరణ్ ఊపిరి లేని స్థితిలో కనిపించాడు. అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు.



**మరణం పై అనుమానాలు...**

తన కుమారుడు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకపోయినా, ఆకస్మికంగా మృతిచెందడంపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి జంగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు విచారణాధికారి ఎఎస్ఐ ప్రభాకర్ తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. మృతికి గల అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

■ కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

■ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

■ అతి త్వరలో కోటి రూపాయల సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి

**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బిహెచ్ఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని.. మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులై నిర్మాణం చేపట్టడం జరుగుతుందని



తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ.. ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని.. వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, పాల్గొన్నారు

## మహా న్యూస్ ఆఫీస్‌పై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల ర్యాలీ

**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** మహా న్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,మండల స్థాయి రిపోర్టర్లు ర్యాలీ నిర్వహించి సంఘీభావంగా తెలిపారు. ఈ ఘటనపై నిరసనగా వారు అంబేద్కర్ విగ్రహా%శీ% వద్ద నిరసన తెలిపి,ర్యాలీ నిర్వహించి, డీఎస్పీకి వినతిపత్రాన్ని సమర్పించారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ జరగుతున్న ఈ తరహా దాడులు పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇకపై మీడియా ప్రతినిధులపై ఎవరైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని,పోలీసు అధికారులను కోరారు.జర్నలిజం అనేది సమాజానికి సేవ చేసే ఒక అత్యంత కీలకమైన వృత్తి. ప్రజలకు అవగాహన కల్పించడం, నిజాన్ని వెలికి తీసి నివేదించడం,ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం వంటి బాధ్యతలు




నిర్వహిస్తున్న మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంపై దెబ్బ తీయడమేనని వారు అన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందచేసిన కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి





**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో జీవిస్తున్న తులసి మాయ వయసు 65 సంవత్సరాలు నేపాల్ నుంచి పొట్ట గడుపు కోసం పిల్లలతో వచ్చి 30 సంవత్సరాలు గా బొల్లారంలో జీవిస్తున్న తులసి మాయ ఆదివారం అనారోగ్యంతో కన్ను మూయడం జరిగింది. ప్రతి రోజూ డ్యూటీకి వెళ్తే గాని పొట్ట గడవని పరిస్థితి వాళ్ళది. కాలనీవాసులు బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దగ్గరికి వెళ్లి ఒక పేద కుటుంబంలో వ్యక్తి చనిపోయారు సార్ మీ వంతుగా ఏమన్నా సాయం చేయమని కోరడంతో ఆనంద్ కృష్ణారెడ్డి కాలనీ కి వెళ్లి మృత దేహాన్ని చూసి ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా పదివేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కాలనీవాసులు అడగంగానే సాయం చేసి ఆదుకున్నందుకు మీ మేలు ఎప్పుడూ మర్చిపోలేము అని కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణం, ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్ కమాన్ నిర్మాణాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సొంత నిధులతో పూర్తి చేయించిన నేపథ్యంలో ఆదివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ముఖద్వారాన్ని ప్రారంభించి, కాలనీ వాసుల అభినందనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, నా వంతు కృషి చేయడం నా బాధ్యత. ఈ ముఖద్వారం మీ అందరికీ ఉపయోగకరంగా, కాలనీకి శోభను తెచ్చేలా ఉండాలి. అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మీతో ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## బీజేపీ అధ్యక్ష పదవి.. రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్: నవభూమి ప్రతినిధి-** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను కూడా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి అడుగుతానని అన్నారు. అధ్యక్ష పదవి ఇస్తారా లేదా అనేది పార్టీ అగ్రనేతల ఇష్టమని చెప్పారు. తాను 1995 నుంచి 2009 వరకు హిందూవాహినిలో ఫిజికల్ చీఫ్‌గా పనిచేశానని గుర్తుచేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో రాజాసింగ్ మీడియాతో మాట్లాడారు. 2009లో మున్సిపల్ కార్పొరేషన్ టికెట్‌ని తాను మంగళ్‌హట్ డివిజన్ నుంచి బీజేపీ నేతలను అడిగితే ఇవ్వలేదని అన్నారు. బీజేపీ నుంచి టికెట్ రాకపోవడంతో టీడీపీ తరఫున టికెట్ తీసుకొని ఆ సమయంలో కొట్లాడానని ఆ తర్వాత టీడీపీ కార్పొరేటర్‌గా గెలిచానని గుర్తుచేసుకున్నారు రాజాసింగ్

# జ్యోతిబా పూలే విగ్రహం ప్రతిష్టాపనకు మాల సంఘం అంగీకారం

### ■ ఘనంగా బిఆర్ అంబేద్కర్‌కు 173వ వారం పూలమాలలు



**దమ్మాయిగూడ,జూన్29,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆర్ జి కె కాలనీలోని ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 173 వ వారం ఘనంగా పూలమాలలు నిర్వహించినారు. ఆదివారం రాజీవ్ గృహకల్ప కాలనీ చైతన్య భూమి లో వెలసిన ప్రపంచ జ్ఞాని,సింబలాఫ్ నాలెడ్జ్ భారతరత్న డాక్టర్ భీమ్ రామ్ రాంజీ అంబేద్కర్‌కి రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ రాధాకృష్ణ, కార్యనిర్వహక కార్యదర్శి పాడుగుల చంద్రమౌళిలు హాజరై ఆ మహనీయుడి ఘనంగా పూల మాలలు సంపర్పించారు. అనంతరం మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు యాట మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బహుజనులు చదువుకుని చైతన్యవంతులుగా మారారంటే అది కేవలం సావిత్రి బాయి పూలే కృషితోనే అని కొనియాడుతూ, ఆర్ జీ కె మాల సంక్షేమ సంఘం లో అందరూ సమానులే... పదవులు కాదు.. పని చేసే విధానం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు కలసి మెలసి ఉండాలన్నదే నా అభిమతం మని,వ్యక్తికన్న వ్యవస్థ ముఖ్యమని తెలుపుతూ ఆ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిబా పూలేని ఆదర్శంగా తీసుకుని ప్రపంచంలోనే ఉన్న చదువులు చదివి జ్ఞానవంతుడుగా వెలిశాడన్నారు. ఆర్ జి కె కాలనీ మాల సంక్షేమ సంఘంలోని పెద్దలు,మాల కుల సభ్యులందరూ సమష్టి నిర్ణయంతో జ్యోతిబా పూలే విగ్రహ ప్రతిష్ట కు సంఘీభావం తెలిపి విగ్రహం ప్రతిష్టాపన కు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు అబ్బులు,మాజీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షురాలు రూప, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు పరశు రాం,కోశాధి కారి చెన్నయ్య,జనరల్ సెక్రటరీ సాయి బాబా,వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, జాయింట్ సెక్రటరీలు రాధాకృష్ణ, తరుణ్, కార్య నిర్వహక కార్యదర్శి చంద్రమౌళి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,మురళి, వెంకటేశ్ (గ్యాస్),మనోజ్,వీరేశం, సన్నీ, కె వి రావు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవులకు ఎన్నికలు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పదవులకు ఉత్సాహభరిత వాతావరణంలో సజావుగా, పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగాయి. హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం మున్నూరుకాపు సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నియమింపబడిన కమిషన్ ఈ ఎన్నికలను ప్రజాస్వామిక పద్ధతిలో, అందరికి ఆమోదయోగ్యంగా జరిపించడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది పెంటయ్య పటేల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కంచె సత్యనారాయణ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎన్నికల ప్రధానాధికారిగా ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ,ఆయనతో పాటు ఐఆర్‌ఎస్ రిటైర్డ్ అధికారి మంగపతిబాబు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్రబాబు,న్యాయ సలహాదారులు సీనియర్ అడ్వకేట్లు ఊసా రఘు, లవంగాల అనిల్ వ్యవహరించారు. సంఘం అధ్యక్షులుగా పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, కోశాధికారి సత్యనారాయణల చేత ఎన్నికల ప్రధానాధికారి లక్ష్మీనారాయణ ప్రమాణం చేయించి,పత్రాలు అందజేశారు. సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులుగా వేణుగోపాల్ పటేల్, డాక్టర్ జే.ఏన్.వెంకట్ పటేల్,చల్లా హరిశంకర్ పటేల్,మహిళా విభాగం అధ్యక్షురాలుగా బండి పద్మక్క పటేల్ ను అపెక్స్ కౌన్సిల్ నియమించి, వారికి పత్రాలు అందజేయడం జరిగింది. ఎన్నికైన, నియమితులైన వారిని పలువురు శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కూకట్‌పల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

### ■ మెట్రో పిల్లర్ వద్ద బైక్‌ను ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం



**కూకట్ పల్లి, జూన్ 29, (నవభూమి ప్రతినిధి) :** బోడుప్పల్‌కు చెందిన యువకుడు ఓ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన కూకట్పల్లి స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% బోడుప్పల్ రాజీవ్‌నగర్‌కు చెందిన పాడియా తిరుపతయ్య కుమారుడు పి. సురేష్ (24) ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో కూకట్‌పల్లిలోని ఫ్రెండ్స్‌ను కలవాలని నిఘా చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. రాత్రి 10 గంటలకు తల్లిదండ్రులకు ఫోన్ చేసి, ఫ్రెండ్ ఇంట్లోనే ఉండి ఉదయమే తిరిగి వస్తానని చెప్పాడు. తెల్లవారుజామున 4 గంటలకు వస్తున్నానంటూ మళ్లీ ఫోన్ చేసి ఇంటి వైపు బయలుదేరాడు. అయితే, ఉదయం 5 గంటలకు కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెట్రో పిల్లర్ నంబర్ 839 వద్ద ఆక్టివ్ స్కూటీపై బాలానగర్ వైపు వెళ్తున్న సురేష్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. 108 అంబులెన్స్ వచ్చి ధృవీకరించగా అప్పటికే సురేష్ మృతి చెందినట్లు తేలింది. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన వాహనం గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం: మందుముల పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు స7కాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పులిగిరి భార్గవి రూ,42 వేలు, పళ్ళ రచన రూ,50 వేలు మామిళ్ళ అనిల్ యాదవ్ రూ,60 వేలు సుగుణమ్మ రూ,60 వేలు మంగమ్మ రూ,55 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈకార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫిక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరిక సుధాకర్,ప్రనిల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,సత్యనారాయణ, మహేందర్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు,

## ఉప్పల్‌లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం

### ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్-నవభూమి-** ఉప్పల్ లో బోనాల సందడి మొదలైంది.ఆదివారం పోచమ్మకు కుమ్మరులు తొలి బోనం చేశారు.కుమ్మరుల తొలి బోనంకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కుమ్మరి పెద్దలతో కలిసి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు,ఈకార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ,గుమిడెల్లి యాదయ్య,గుమిడెల్లి మల్లేష్, భాస్కర్,బుల్లెట్ కృష్ణ, గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్,పొట్లూరి కృష్ణ,పొట్లూరి వెంకటేష్, పొట్లూరి శ్రీనివాస్, మహేష్,సదాసాయి భిక్షపతి,గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్, నర్సింహ,మశెట్టి రాఘవేంద్ర,,సాయి,రవి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు,

## హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అదృశ్యం

**మియాపూర్, జూన్ 29 నవభూమి-:** ఆర్థిక సమస్యలతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అదృశ్యమైన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. మియాపూర్ ఎస్సై కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ మాతృశ్రీ నగర్‌లో నివసించే దేవకుమార్(40) ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. గర్భిణి అయిన భార్య ప్రసవం నిమిత్తం ఇంటికి వెళ్ళింది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా దేవకుమార్ ఆదివారం ఉదయం తన సహచర ఉద్యోగులు కొందరికి వాట్సాప్ ద్వారా సందేశాలను పంపాడు. తదుపరి తాను ఇంట్లో నుంచి వెళ్ళిపోతున్నట్లు పేర్కొన్నాడు. తోటి ఉద్యోగులు దేవ్ కుమార్ ఆచూకీ కోసం వెతికినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదు. దీంతో దేవకుమార్ ఆచూకీపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రేమించిందన్న ఒక్క తప్పుతో హత్య

■ 14 ఏళ్ల పరువు హత్య కేసులో నిందితుని కోసం గాలింపు

**కూకట్‌పల్లి, జూన్ 28, (నవభూమి ప్రతినిధి):** మానవత్వం మంట కలిసిన ఘోర పరువు హత్య కేసు మళ్లీ వెలుగులోకి వచ్చింది. 2011లో చోటుచేసుకున్న ఈ దారుణమైన హత్య కేసులో బాలానగర్ పోలీసులు కీలక నిందితుడి కోసం తిరిగి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రేమ వివాహం చేసుకున్న యువకుడిని అతడి భార్య తండ్రి కుట్రపూరితంగా హత్య చేయించిన ఘటన ఈ కేసుకు కేంద్ర బిందువైంది.

**ప్రేమించారన్న కారణంతో ప్రాణాలు తీశారు...**


మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన ఉమాకాంత్ (ఎస్సీ) ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతను పెరిక కులానికి చెందిన రజితను ప్రేమించి బాలానగర్‌లోని పోచమ్మ గుడిలో పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరూ మేజర్లు కావడంతో న్యాయబద్ధంగా పెళ్లి అయినా, ఆమె తండ్రి రాజయ్య (%ూ%1) దీనిని అంగీకరించలేకపోయాడు.

**ఘోరమైన కుట్ర, 1.2 లక్షల రూపాయల డీల్...**

రాజయ్య తన అల్లుడు తిరుపతి (%ూ%2) ద్వారా ముగ్గురు వ్యక్తులతో రూ.1.2 లక్షలు చెల్లించి హత్య కుట్ర పన్నాడు. ఈ కుట్రలో శ్రీనివాస్ (%ూ%3) మందమర్రి ప్రాంతానికి చెందినవాడు, కృష్ణ ప్రమోద్ అలియాస్ కృష్ణ (%ూ%4) సికింద్రాబాద్ వారసిగూడలో రెస్టారెంట్‌లో పని చేస్తున్నవాడు, కీలక పాత్ర పోషించారు.

**ఫిరోజ్‌గూడ నుంచి బెంగళూరు వరకు కిడ్నాప్, హత్య...**

2011 ఏప్రిల్ 7న ఫిరోజ్‌గూడలో ఉమాకాంత్‌ను గుర్తించి, కారులో కిడ్నాప్ చేసి బెంగళూరుకు తీసుకెళ్లారు. అక్కడ బెల్లందూర్ ప్రాంతంలోని నాలాలో దారుణంగా హత్య చేసి శవాన్ని పడేశారు. హత్య అనంతరం నిందితులు తిరిగి




హైదరాబాద్‌కు పరార్ అయ్యారు.

**హాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు, కోర్టులో విచారణ...**

ఈ కేసు బెంగళూరు హాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయి, హైదరాబాద్‌లో బాలానగర్ పోలీస్ స్టేషన్ క్రైం నెంబర్ 149/2011గా నమోదు అయింది. తరువాత ఎస్సీ నెంబర్ 96/2017గా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఎల్బీనగర్, రంగారెడ్డి జిల్లాలో విచారణ ప్రారంభమైంది.

ఐపిసి సెక్షన్లు 120(బి), 363, 302, 201, 109 ఆర్ బై డబ్ల్యు 34 కింద కేసు దాఖలైంది. నలుగురు నిందితులు జ్యుడీషియల్ రిమాండ్ అనంతరం బెయిల్‌పై బయటికి వచ్చారు.

**ఏ4 కృష్ణ ప్రమోద్ పరార్.. పోలీసుల గాలింపు ముమ్మరం**

కోర్టుకు హాజరుకాకుండా పరారైన ఏ4 కృష్ణ ప్రసాద్ కోసం ప్రస్తుతం బాలానగర్ పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి ఆచూకీ కోసం పలు ప్రాంతాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. సమాచారం ఇచ్చినవారికి నగదు పారితోషికం ప్రకటించే అవకాశాలున్నాయి.

**సమాజానికి పరీక్షగా మారిన పరువు హత్యలు**

ప్రేమించడాన్ని అవమానంగా భావించి, హత్య చేయడం సమాజంలో మానవ విలువల పతనానికి నిదర్శనమని న్యాయవాదులు, సామాజిక వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఈ కేసులో కోర్టు తీర్పు కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాల్ని అందించటమే

# ప్రజా పాలన ప్రథమ లక్ష్యం

■ గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్

■ "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ లింగమయ్య నగర్ కాలనీలో పర్యటన



**ఉప్పల్- నవభూమి:** "బస్తీ బాట"లి కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లింగమయ్య నగర్ కాలనీలో ఆదివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది,కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి అలాగే ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు అమలు అయిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయో లేదా అని ఆరా తీయడం జరిగింది. పథకాలు అందని వారికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో ప్రతీ ఇంటికి ఆరు గారంటీలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం ఏ .ముజీబ్ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,పంజాల శ్రీనివాస్ ,కోయలకొండ రాజేష్ ,మల్లు ,కె.శివ ,మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు ,వెంకట్ ,ఎం.రఘు ,సాయి, ఎన్ .సూరజ్ ,భరత్ తదితరులు పాల్గొన్నారు

## పట్నం అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులుగా శివకుమార్

**ఇబ్రహీంపట్నం, జూన్ 29 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం అంబేద్కర్ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా మాదరి శివకుమార్ ఎన్నికయ్యారు. అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ లు ఈగల రాములు, భర్తకి జగన్నాధంల ఆధ్వర్యంలో ఆదివారం ఈ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుతో పాటు ప్రధాన కార్యదర్శిగా లకుమల్ల అరవింద్, ఉపాధ్యక్షులుగా కొలుకులపల్లి శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు పట్టణ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి మురళి కృష్ణ, బండి మహేష్, నూకల అంగత్ కుమార్, భర్తకి రాజు, యంజాల లక్ష్మయ్య, బండి నర్సింగ్ రావు, భర్తకి పోచయ్య, ఆముదాల యాదగిరి, బండి అనిల్ కుమార్, రాయికంటి సతీష్, జెట్టి శ్రీహరి, మాదరి శ్రీనివాస్, కొలుకులపల్లి యాదగిరి, హనుమల్ల నందు, మాదరి రాజ్ కుమార్, భర్తకి సురేష్, నూకల యాదరిగి, యంజాల మహేష్, మంత్రి దశరథ్, కోలుకులపల్లి గణేష్, నాగరాజ్, ఈగల



ఆంజనేయులు, కొలుకులపల్లి క్రాంతి కుమార్, కార్తీక్, లకుమల్ల కిరణ్, బత్తుల భార్గవ్, యంజాల నరేష్, బుద్ధి దీపక్, సాయి, మహేష్, విష్ణు, రాకేష్, ప్రకాష్, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారికి బోనం సమర్పించిన గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు మొగలి లింగం



**ఉప్పల్-నవభూమి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ఆత్మీయుల ఆత్మ బంధువు , గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు మొగలి లింగం బద్ది పోచమ్మ అమ్మ వారికి ఆదివారం బోనం సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పేదల పెన్నిది, అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే భావన కలిగిన వారు డివిజన్ అధ్యక్షులు, గాంధీనగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, గాంధీనగర్ మాజీ అధ్యక్షులు బబ్బు గంగాధర్, బొట్టుపల్లి రవి, గాంధీనగర్ ఉపాధ్యక్షులు రమేష్, ఎర్ర బిక్షపతి, బొడ్డుపల్లి శీను, బొడ్డుపల్లి శివకుమార్, శంకర్, చిన్న పాల్గొనారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మొగలి లింగం కాలనీ గౌరవ అధ్యక్షులు ఎం.డి. రఫిక్ ను కాలనీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు

# బంజారా ఆత్మీయ సమ్మేళనంలో మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్



**ఉప్పల్ - నవభూమి :** టూరిజం ప్లాజా హెూటల్ లో బంజారా ప్రజా ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగ,సంఘాల నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు,ఈ సందర్భంగా బంజారాల ఐక్యత, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం, పలు అంశాలపై చర్చించి తీర్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రాంచంద్రునాయక్ ,పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలునాయక్,రాందాస్ నాయక్, మాజీ మంత్రి రవీందర్ నాయక్,మాజీ ఎమ్మెల్యే జగన్ నాయక్,మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్, ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు వెంకటేష్ చౌహన్,రాజేష్ నాయక్,పలు సంఘాల నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు

# గృహిణి ఆత్మహత్య

**కొండాపూర్, జూన్ 29 నవభూమి :** భవనం పైనుంచి దూకి గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరంభ టౌన్‌షిప్‌లో ప్రసాద్ రావు, కుమారి(33) దంపతులు కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. కాగా కుమారి గత కొంత కాలంగా మానసిక రుగ్మతతో బాధపడుతుంది. ఇదే క్రమంలో శనివారం రాత్రి కుమారి భవనంపై నుంచి కిందకు దూకింది. దీంతో తీవ్రంగా గాయపడిన కుమారి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాలుడి మృతిపై ఆందోళన

**సూర్యాపేట-నవభూమి:** వైద్యుడి నిర్లక్ష్యం తోనే బాలుడి మృతిచెందాడని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యు లు సంబంధిత ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఆదివారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలంలోని గుడిత ండాకు చెందిన జాటోత్ జలంధర్-మనీషా దంపతులకు మొదటి సంతానంగా మూడు నెలల క్రితం బాలుడు జన్మించాడు. నాలుగు రోజుల క్రితం బాలుడికి వాంతులు చేసుకోవడం, జ్వరం రావ డంతో చికిత్సనిమిత్తం సూర్యాపేటలోని ప్రైమ్ చిన్న పిల్లల ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. రెండు రోజులు బాలుడు మంచిగానే ఉన్నప్పటికి మూడో రోజు నుంచి బాలుడి ఆరోగ్యం బాగాలేదని తల్లిదండ్రులు వైద్యుడికి తెలిపినా పట్టించుకోలేదని కుటుంబసభ్యులు తెలిపారు. తీరా బాలుడి ఆరోగ్యం విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం, హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని వైద్యుడు సూచించాడు.

## ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ డా. కిఫాయత్ ఎండికు

# భారతీయ పద్మభూషణ్ సమ్మాన్ అవార్డు

■ త్రివిధ దళపతుల చేతుల మీదుగా సన్మానం స్వీకరించిన గౌరవ విజేత



**హైదరాబాద్ 29, జూన్ (నవభూమి):** భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో న్యూఢిల్లీ, ప్రధానమంత్రి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించిన ఒక అవార్డు కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల రక్షణ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ సమాచార హక్కు చట్టం సాధనా కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా. కిఫాయత్ ఎం.డి కు భారతదేశం గర్వించదగ్గ భారతీయ పద్మభూషణ్ సమ్మాన్ అవార్డు ప్రదానం చేయడం అత్యంత గౌరవదాయకమైన ఘట్టంగా నిలిచింది. ఈ పురస్కారం భారత త్రివిధ దళాలకు చెందిన మేజర్ జనరల్స్ (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) చేతుల మీదుగా అందించడం ఈ ఘనతకు మరింత విలువను చేకూర్చింది. మానవ హక్కుల పరిరక్షణ, సమాచార హక్కు చట్ట సాధన, సామాజిక సేవల్లో సిన్సియర్ గా కొనసాగుతున్న కృషికి ఆయనకు ఇది ఒక విలక్షణమైన గుర్తింపు. పేదల కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తిత్వానికి దేశ స్థాయిలో లభించిన ఈ గౌరవం సామాజిక సేవను జీవిత ధ్యేయంగా భావించే ప్రతి ఒక్కరికి ప్రేరణ కలిగించే అంశం. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మిత్రులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, సామాజిక వేత్తలు, నేడు అభినందనలతో, ప్రశంసల వెల్లువలో ముంచెత్తుతున్నారు. మౌనోద్యమం ద్వారా నడిపిన ఉద్యమానికి ఈ గుర్తింపు వెలకట్టలేని పురస్కారం. తెలంగాణకు తలఎత్తుకునే గౌరవాన్ని, కన్న తల్లిదండ్రులకు, కుటుంబానికి పుట్టిన గడ్డకు మంచి గౌరవాన్ని గుర్తింపును తీసుకొచ్చిన క్రమంలో, ఈ ఘనత యావత్ యువతలో సేవా స్ఫూర్తిని రగిలించేలా నిలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. డా. కిఫాయత్ ఎం.డి కు హృదయపూర్వక అభినందనలు ఇదే స్ఫూర్తితో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించే ప్రేరణ కావాలని ఆకాంక్ష

# ఉప్పల్‌లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం

■ ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ పోచమ్మ అమ్మవారికి కుమ్మరుల తొలి బోనం సమర్పణ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉప్పల్ కుమ్మరి సంఘం పెద్దలతో కలిసి ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పోచమ్మకు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉప్పల్ కుమ్మర్లు పోచమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం ఒక ఆనవాయితీగా వస్తున్నదని, కానీ ప్రతి సంవత్సరం ఉప్పల్ కుమ్మరులు అమ్మవారికి మొదటి బోనం గోలుకొండలో సమర్పించే వారిని,కానీ ఈ సంవత్సరం నుండి పోచమ్మ అమ్మవారికి తొలి బోనం ఉప్పల్లోనే సమర్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఈ సంవత్సరం నుండి కుమ్మరుల తొలి బోనం ఉప్పల్ పోచమ్మ అమ్మవారికి ఉప్పల్లోనే సమర్పిస్తామని తెలిపారు,ఈకార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ ,గుమిడెల్లి మల్లేష్,గుమిడెల్లి యాదయ్య భాస్కర్,బుల్లెట్ కృష్ణ,గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్,పొట్లూరి కృష్ణ, పొట్లూరి వెంకటేష్, పొట్లూరి శ్రీనివాస్, మహేష్, సదాసాయి భిక్షపతి, గుమిడేలి శ్రీనివాస్, గుమిడెల్లి అశోక్, నర్సింహ, మశెట్టి రాఘవేంద్ర,సాయి, రవి, ఉపేందర్, పెద్ద ఎత్తున మహిళలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బింగి శ్రీనివాస్,మార్క శ్రీనివాస్, బాలకృష్ణ గౌడ్,గణేష్,శ్యామ్, నర్సింగ్ నేత కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు

# బండి రమేష్‌ను ఘనంగా సన్మానించిన అంబికా కాలనీ చర్చి సభ్యులు

■ రమేష్ పార్టీకి అంకితభావంతో సేవలు





**కూకట్‌పల్లి, జూన్ 28, (నవభూమి ప్రతినిధి):** ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడిగా నియమితులైన కుకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్‌ను బాలనగర్ డివిజన్‌లోని అంబికా కాలనీలో ఉన్న క్రైస్తవ ప్రార్థనా మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ పౌల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, సంఘ సభ్యులు దైవ గీతాలు ఆలాపించి బండి రమేష్‌కు పూల హారాలు వేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాస్టర్ పౌల్, సంఘ సభ్యులు మాట్లాడుతూ..బండి రమేష్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న విషయం అభినందనీయమన్నారు. వారు పార్టీ నిర్వహణలో మరిన్ని కీలక బాధ్యతలు చేపట్టి, ప్రజాసేవలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలన్నది మా ఆకాంక్ష అని తెలిపారు. సమావేశానికి అంబికా కాలనీ క్రైస్తవ సంఘం సభ్యులతో పాటు స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం రమేష్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, సంఘం ప్రార్థనలు తనకు మరింత బలాన్నిస్తాయన్నారు.

## శ్రీరమణ పురం కాలనీలో రోడ్డు పనులను పరిశీలించిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు



**ఉప్పల్-నవభూమి:** ఉప్పల్ డివిజన్ శ్రీ రమణపురం కాలనీలో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం పరిశీలించారు.శ్రీ రమణపురం కాలనీ అధ్యక్షులు సందిల రాములు, గడ్డం రవికుమార్,వి. త్రిమూర్తులు, వి.లక్ష్మారెడ్డి,జి. రామకృష్ణ, ఏ.సుధాకర్ కాలనీవాసులు పాల్గొన్నారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సీఈ రోడ్డు పండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను కోరారు.కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో మిగిలి ఉన్న రోడ్లను త్వరగా నిధులు మంజూరు చేసి ప్రారంభించాలని అధికారులకు ప్రజాప్రతినిధులను కోరారు

## ఆర్కే నగర్ నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన కాలనీవాసులు



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆర్కే నగర్ లో నూతనంగా రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆదివారం కాలనీవాసులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఇక్కడి కాలనీ వాసుల అవసరాలు , కోరిక మేరకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయించడం పట్ల ఆర్కే నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ వాసుల చిరకాల స్వప్నమైన రాధాకృష్ణ నగర్ రైల్వే స్టేషన్ ఏర్పాటును సాకారం చేసినందుకు వారు ఎమ్మెల్యే మర్రి, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే రిటైర్డ్ సీనియర్ అధికారి ఎన్ రంగారావు రైల్వే స్టేషన్ ఏర్పాటు కోసం తన వంతు కృషి చేయటం పట్ల కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ తో పాటు ఆర్కే నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి సోమశేఖర్ ఉపాధ్యక్షులు సిహెచ్ రాఘవేంద్ర, కె.వి వి ఎస్ ఎస్ గుప్తా, కార్యదర్శి పి రవి కిరణ్ ,కోశాధికారి పివివి సాయినాథ్, అసోసియేషన్ సభ్యులు పి విజయ్ కుమార్, ఎన్ శ్యామ్, బి శివకుమార్, నయీమ్ ఖాన్, సుధాకర్, ఎన్ రంగారావు, కార్తీక్ పాల్గొంటున్నారు.

### దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న

# నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి
- సల్మాన్ బేగ్,టి.సత్య ప్రసాద్,ఏఐవైఎఫ్
- మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి




**ఉప్పల్ -నవభూమి:** భారత దేశ ప్రయోజనాలను,ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు,ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి సల్మాన్ బేగ్,టి.సత్య ప్రసాద్ లు మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు.భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి,ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. “మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. ‘హౌడీ మోడీ’, ‘నమస్తే ట్రంప్’ వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు.మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని,రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్,మోసిన్, ప్రదీప్,గిరి,ప్రభు పాల్గొన్నారు.

# పరిశ్రమల శాఖపైన సీఎం నివాసంలో సమీక్ష

- సీఎం రేవంత్ రెడ్డి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** హాజరైన మంత్రి శ్రీధర్ బాబు,సీఎం సలహాదారు వే నరేందర్ రెడ్డి,ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి.స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్,డైరెక్టర్ ఆఫ్ ఇండ్రస్టీస్ నిఖిల్ చక్రవర్తి,టీజీఐసీసీ వైస్ చైర్మన్ శశాంక.

సమీక్షలో ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ భూ సేకరణ తొందరగా పూర్తి చేయాలి

డేటా సెంటర్ల ఏర్పాటు పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..

డేటా సెంటర్లు కోసం కావాల్సిన స్థలం సిద్ధం చేయాలి..

పెట్టుబడుల కోసం రాష్టానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎవరూ వెనక్కి వెళ్లడానికి వీలు లేదు..

నిమ్జ్ లో మిగిలిఉన్న భూ సేకరణ ను తక్షణమే పూర్తి చేయాలి..

రైతులతో మాట్లాడి భూములు ఇవ్వడానికి ఒప్పించాలి..

ఫ్యూచర్ సిటీ లో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి%

ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ కోసం అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఆర్కిటెక్చర్స్ ను నియమించుకోవాలి. స్పోర్ట్స్ క్యాంప్లెక్స్ లో క్రికెట్,ఫుట్ బాల్,గోల్ఫ్ వంటి అన్ని క్రీడలు ఉండేలా ప్లాన్ చేయాలి, మెగా ప్రాజెక్ట్స్ పైన మంత్రి వర్గ ఉపసంఘం ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించి ప్రతిపాదిత ప్రాజెక్ట్స్ పైన చర్చించాలి, 2024 లో గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ వచ్చాయి 2025 లో ఇప్పటికే 25 గ్లోబల్ కెపబులిటీ సెంటర్స్ వచ్చాయి..మరిన్ని సెంటర్స్ వచ్చేలా కృషి చేయాలి

100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకొని అధికారులు పని చేయాలి..

# సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్

**హైదరాబాద్, జూన్ 29 నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా స్పందించారు. ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోదీని చూసి తెలుసుకోమంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మరి నువ్వు సిద్ధమా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయాల కోసం ఇలా మాట్లాడితే.. ఎలా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీరు, మీ క్యాబినెట్ సహచరులు ఇలా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవిపై మంగళవారం క్లారిటీ వస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి.. నోటిఫికేషన్ ఈ రోజు వస్తుందన్నారు. సోమవారం నామినేషన్లు వేస్తారన్నారు. మంగళవారం నూతన అధ్యక్ష పదవిపై ప్రకటన వస్తుందని చెప్పారు. అయితే రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించనున్న సునీల్ బన్సల్, శోభా కర్లందాజ్లే సోమవారం రాష్ట్రానికి రానున్నారని వివరించారు. వారి సమక్షంలోనే నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ ఛైర్మన్ డా. సత్యం శ్రీరంగం
- బాలాజీనగర్‌లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం
- యువతరంలో రక్తదానంపై అవగాహన పెంచాలి





**కూకట్‌పల్లి, జూన్ 29, (నవభూమి ప్రతినిధి):** పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ ఛైర్మన్ డా. సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. బాలాజీనగర్ డివిజన్‌లోని వివేక్‌నగర్ శ్రీ చైతన్య స్కూల్ ప్రాంగణంలో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ యువధ్వని, శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని డా. సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ బుధపూర్ణిమ (డిస్ట్రిక్ట్ 320డి), క్లోవ్ డెంటల్, యువాన్ హెల్త్ ల్యాబ్స్ సంస్థలు భాగస్వాములుగా సేవలందించాయి. ఈ సందర్భంగా డా. సత్యం మాట్లాడుతూ ...అనేక మంది తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్ర వ్యాధులకు గురవుతున్నారన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండడం ద్వారా వారి ప్రాణాలను కాపాడొచ్చని ఈ శిబిరాలు నిరూపిస్తున్నాయన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో కీలకం. అందుకే ప్రతి యువతరంలో రక్తదానంపై అవగాహన పెంచాలని కోరారు. శిబిరానికి విశేష స్పందన లభించిందని, పలువురు యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ఆయన తెలిపారు. అనంతరం రక్తదాతలు, వైద్య బృందాన్ని సత్కరించి ధృవపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, యువధ్వని కన్వీనర్ పవన్ తివారి, శ్రీమతి యామిని కాళీమాత, శ్రవణ్ కశ్యప్ శ్రీవాస్తవ, ఎం.ఎస్.ఎన్. మూర్తి, రాఘవ, శశి హరి, జేస్వంత్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రిని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు



**కూకట్‌పల్లి, జూన్ 29,(నవభూమి ప్రతినిధి) :** తెలంగాణా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మంత్రితో చర్చించామని, మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మంత్రి పూర్తి సహకారం అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో యాగశాల ప్రారంభోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ మేకల



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్, గోపాల్ నగర్ లోగల శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో యాగశాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ లు హాజరై ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చండీయాగం హెూమం ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ లో 5 ఎం ఎల్ డి వాటర్ రిజర్వాయర్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉమామహేశ్వర్ మధుసూదన్ , సాంబమూర్తి, భాస్కర్, శ్రీనివాసులు సాంబమూర్తి, సత్యనారాయణ,విష్ణుమూర్తి , ఉషాదేవి , సరోజ బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, బైరు అనిల్,సిద్ధి రాములు, కృష్ణ గౌడ్, హేమంత్, శశిధర్, వాసు, లావణ్య శ్రీలత ,సుధా, కార్యకర్తలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రారంభోత్సవం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 30:** జల,థర్మల్ విద్యుత్తుకు ప్రత్యామ్నాయం గా సౌరశక్తి మెరుగైనదని, నాణ్యతతో కూడినదని, చాలా చౌకగా లభిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు



# మహా న్యూస్ ఛానల్‌పై దాడికి టీడబ్ల్యూజేఎఫ్ ఖండన

- దాడి చేసిన వారిని శిక్షించాలి:టీడబ్ల్యూజెఎఫ్

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూన్ 29:** మహా టివి న్యూస్ ఛానల్ పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్ నగరం నడిబొడ్డులో ఛానల్ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టులు పని చేస్తున్న సమయంలోనే బిఆర్ఎస్ నాయకులు పెద్ద పెద్ద బండ రాళ్ళతో విధ్వంసానికి పాల్పడడం, బీభత్సం సృష్టించడం సరికాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ మీడియా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి అని వారు వ్యాఖ్యానించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు,ఇతర మీడియా సంస్థలు ప్రచురించే, ప్రసారం చేసే వార్తా కథనాల్లో తప్పులుంటే వాటిపై చర్యలు తీసుకోవడానికి చట్టపరమైన మార్గాలున్నాయని, కానీ ఈ విధంగా భౌతిక దాడులు చేయడం సహించరానిదని పేర్కొన్నారు. ఈ దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించవలసిన వివిధ పార్టీల నేతలు మీడియా సంస్థలపై, అందులో పని చేస్తున్న జర్నలిస్టులపై దాడికి దిగడం భారత రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వార్తా కథనాలు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని మహా టీవీ స్టూడియో పై దాడి చేసిన దుండగులు హెచ్చరికలు చేసినట్లు మహా టీవీ యాజమాన్యం పేర్కొన్నదని, తక్షణమే పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం ఈ ఘటనపై విచారణ జరిపి దుండగులు ఎవరు..? ఎందుకు దాడి చేశారు..? అనే విషయాలను ప్రజానీకానికి తెలియపరచాలని వారు డిమాండ్ చేశారు.

# క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసిన మల్లారెడ్డి హెల్త్ సిటి ఛైర్మన్ భద్రారెడ్డి

**మేడ్చల్– జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీ మరపల్లి గూడెం గ్రామంలో మార్పల్లి గూడెం సీజన్ 5 ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్బహుమతులప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హెల్త్ సిటీ ఛైర్మన్ శ్రీ చామకూర భద రెడ్డి విచ్చేసి గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మాజీ సహకార బ్యాంక్ ఛైర్మన్ డొంకిని బిక్షపతి గౌడ్ . ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి నాయకులు మంకం రవి వెంకటేష్ గౌడ్ బండారి ఆంజనేయులు గౌడ్ బొక్కవిష్ణువర్ధన్ రెడ్డి . మంకయ్య . అన్నుభాయ్ .బిజిలి సదానంద్ .ఖలీల్ .మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ ఎండి సిరాజ్ టోర్నమెంట్ నిర్వాహకులు క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు



# విద్యుదాఘాతంతో రైతు మృతి

**నేరేడుగొమ్ము–నవభూమి:** బోరు మోటార్‌కు విద్యుత్ సరఫరా కాకపోవడంతో స్తంభం ఎక్కి వైర్లను సరిచేస్తున్న రైతు విద్యుదా ఘతంతో మృతిచెందాడు. ఆదివారం నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం బచ్చాపురం గ్రామం లో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ కోటేష్ తెలిపిన వివరాల ప్రకారం... బచ్చాపురం గ్రామానికి చెందిన కేతావత్ లస్కర్(32) తనకున్న మూడు ఎకరాల్లో పత్తి, కూరగాయల సాగు చేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం భార్య సులోచనతో కలిసి పొలం వద్దకు వెళ్లాడు. పొలానికి నీరు పెట్టేందుకు బావి వద్ద ఉన్న మోటార్‌ను ఆన్ చేసి నీరు రాకపోవడంతో సమస్య తెలుసుకునేందుకు ప్రయత్నించాడు. పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ సరఫరా నిలిపివేసి వైరు సరిచేయడానికి విద్యుత్ స్తంభం ఎక్కాడు. స్తం భంపై వైరును సరిచేసే సమయంలో విద్యుదాఘాతానికి గురై కిందపడి అక్కడికక్కడే మృతి చెందా డు. భార్య సులోచన కేకలు వేయడంతో సమీపంలోని రైతులు అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్- జూన్ 29:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కొండడి యాదవ రావు కు రూ. 60,000/-,కదలిసత్యనారాయణ కు రూ. 37,500/-,భల్లం ఉషారాణి కి రూ.35,000/-, బి.విజయరామ రాజు కు రూ. 32,500/-, బి.విట్టల్ కు 60,000/-ల చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. పలు ఆహ్వానాలు,వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం మాట్లాడుతూ .సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు.. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఆర్య వైశ్యులకు తమవంతు సహకారం అందిస్తా: కూన





కుత్బుల్లాపూర్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి) మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గకమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో ముఖ్యతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సత్యగౌరి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారంలోముఖ్యతిధిగాపాల్గొన్నారు..అనంతరం ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. 2010 లో జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘానికి 2000 గజాల ప్రభుత్వ స్థలాన్నిఇప్పిచ్చానని గుర్తుచేశారు.కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గం సహకరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శ్రీనివాసులు గుప్త, కార్యదర్శి దారం ఇంద్రాసేన గుప్త, కోశాధికారి సోమిశెట్టి పవన్ కుమార్ గుప్త, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బి.రమేష్ గుప్త జగద్గిరిగుట్ట, షాపూర్ నగర్, సూరారం, గాజులరామారం, చింతల్, సుచిత్ర, సుభాష్ నగర్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోదీ 11 ఏళ్ల పరిపాలనకు వినూత్న ప్రచారంతో అభినందన

■ వివేకానంద నగర్‌లో బీజేపీ కార్యకర్తల ప్రచార కార్యక్రమం





కూకట్ పల్లి, జూన్ 30, (నవభూమి ప్రతినిధి) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల విజయవంతమైన పరిపాలనను పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలు ఆదివారం వినూత్న ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన పాలనలో తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, అభివృద్ధి మార్గంలో చేపట్టిన నిర్ణాయక చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సుమిత్రానగర్‌లో వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్వి వంశీ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ డివిజన్ నాయకులు ప్రధానమంత్రి మోదీ ముఖచిత్రాలను ధరించి, ర్యాలీగా మారి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలో గ్యాస్ సబ్సిడీలు, ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన, ముద్రా రుణాలు, ఇంటర్నేషనల్ నైపుణ్య ప్రోత్సాహం వంటి పథకాలను వివరించారు. పాలనలో పారదర్శకత, వేగవంతమైన నిర్ణయాలు, ప్రపంచస్థాయిలో భారత గొప్పతనాన్ని చాటే విధానాలను ప్రజలకు తెలియజేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ భద్రత, ఆర్థిక అభివృద్ధిలో నిరంతరంగా ముందంజలో ఉందని కార్యకర్తలు వివరించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ప్రజల్లో సానుకూల స్పందనను కలిగించిందని బీజేపీ నాయకత్వం పేర్కొంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు రేపన్ రాజు, కె. వేణు తదితరులు పాల్గొన్నారు.

# తొలగించాలి డంపింగ్ యార్డ్..సేవ్ హిందూ స్మశాన వాటిక

■ ఉద్యమానికి అండగా ఉంటాం

■ మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు






అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూన్ 29 : సేవ్ హిందూ స్మశాన వాటిక, తొలగించాలి డంపింగ్ యార్డ్ ఉద్యమానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు ఎన్ మల్లారెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి కన్వీనర్ లు హామీ ఇచ్చారు . ఆదివారం ధర్నా నిర్వహిస్తున్న ప్రాంతాన్ని వారు సందర్శించారు . 133 డివిజన్, సర్వే నెంబర్ 199, హిందూ స్మశానవాటికలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను, అక్రమ డంపింగ్ని, 50 కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలకు సంఘీభావంగా సందర్శించడం జరిగింది. వారు ఈ సందర్భంగా స్పందిస్తూ ఇక్కడ హిందువులకి చాలా అన్యాయం జరుగుతుంది ,ఈ అక్రమ డంపింగ్ ని, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ రాంకీ ప్రైవేట్ సంస్థకి ఎలాంటి అనుమతులు ఉన్నవి ,ఎవరు ఇచ్చారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించడం జరిగింది ఈ అక్రమ నిర్మాణాలను ఆపకపోతే రానున్న రోజుల్లో బిజెపి తరపున పెద్ద మొత్తంలో ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు ఉదయ ప్రకాష్ , జనరల్ సెక్రటరీ సుధాకర్ పడాల, పుష్పవతి, డోలి రమేష్, కరుణ శ్రీ,మెట్టు రాజశేఖర్ రెడ్డి, బాణాపురం ఆనందరావు , అనురాధ, జయలక్ష్మి స్వప్న రాజిరెడ్డి జశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్‌బి కాలనీలో ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం

■ ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్





కూకట్‌పల్లి, జూన్ 29 (నవభూమి ప్రతినిధి): కెపిహెచ్‌బి కాలనీ సెవెన్త్ ఫేజ్ (కైతలాపూర్)లో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. స్థానిక భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ ఘట్టాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి కళ్యాణం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకున్నారు. అదే వేదికపై వేంచేసియున్న పెద్దమ్మ తల్లి బోనాలు కూడా ఘనంగా నిర్వహించబడ్డాయి. తల్లికి బోనాలు సమర్పిస్తూ, డప్పు వాయిద్యాలతో మహిళా భక్తులు ఊరేగింపుగా తరలివచ్చారు. సాంప్రదాయ నృత్యాలు, భక్తి గీతాలతో ప్రాంతం సాంస్కృతిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గంధం రాజు, నలిని కాంత్, శివ చౌదరి, రమణ, గోవిందు, వాసు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను బండి రమేష్ అభినందించారు

## ఆగష్టు 3న బోడుప్పల్‌లో బోనాల జాతర, 4న బలిగంప, రంగం



**మేడ్చల్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** ఆదివారం నాడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బంగారమైసమ్మ దేవాలయంలో గ్రామ పెద్దలు అందరూ కలిసి బోనాల పండుగసమావేశం నిర్వహించారు. అందరూ సమిష్టిగా ఆగష్టు 3 వ తేదీ నాడు బోనాలజాతరనిర్వహించడానికి కార్పొరేషన్ పెద్దలందరూ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలు.... తదితరులు పాల్గొన్నారు

## రూ. 80లక్షలతో చేపట్టే నాలా పనులకు శంకుస్థాపన: కాంగ్రెస్ మేడ్చల్ ఇన్ చార్జి వజ్రేష్ యాదవ్





**మేడ్చల్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వార్డులో నాలా పనులకు శంకుస్థాపన చేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్యాదవ్మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ శివ గౌడ్ ,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, 1వ వార్డ్ ఇంచార్జ్ మజార్ గార్లతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కాలనీ వాసులతో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1 వార్డులో 80 లక్షల రూపాయలతో చేపట్టే నాలా పనులకు శంకుస్థాపన చేశారు

## పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

**ములకలపల్లి జూన్ 29 నవభూమి:** ములకలపల్లి మండల పరిధిలో వెలకంవారిగుంపు గ్రామ శివారులో పోలీసులు పేకాట స్థావరాలపై అకస్మిక దాడులు నిర్వహించి, చట్టవిరుద్ధంగా పేకాట ఆడుతున్న వ్యక్తులను నమ్మదగిన సమాచారం మేరకు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ దాడిలో మొత్తం 12 మంది వ్యక్తులు పోలీసుల చేతిలో చిక్కగా, వారివద్ద నుంచి ఐదు మోటార్ సైకిల్లు, 35,000 రూపాయిలు నగదు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలుపుతూ 12 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు

# మల్కాజిగిరి చింతల బస్తీలో జ్ఞానమాల సమర్పించిన ఇస్మాయిల్









**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 29:** ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 25వ వారం, చింతల్ బస్తీ, మల్కాజిగిరి. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఎస్.సి.వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి సంఘం నాయకులు ఉపేందర్, కుమారస్వామి, నర్సింగరావు,నీలం సతీష్, పద్మారావు, నర్సింగ్, మనోహర్,గణేష్, కన్నయ్య,రామరాజు,రాజు,చందర్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

**తార్నాకలో 209 వ జ్ఞన మాల**

తార్నాక చింతల్ బస్తీలో ప్రతి ఆదివారం నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి 209 వ వారం పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ మా జీవితాలు మార్చినటువంటి మా తండ్రి అయినటువంటి మహనీయుడు మహానుభావుడు ఎప్పుడూ మా జీవితాల్లో వెలుగులాగా కనిపిస్తూ మా బతుకులు మార్చినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదివారం ఆయనని కొలుస్తూ ముందుకు పోవాలని మా బస్తి పెద్దలైనటువంటి సుద్దాల సురేష్ ఎం రాజయ్య టీ లక్ష్మణ్ గూడ నర్సింగ్ రావు గూడ యాదగిరి ఆనంద్ వి మల్లేశం ఎండి అప్సర్ బాయ్ పి నర్సింగరావు ఎల్ భాస్కర్ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం విజయవంతం గా నిర్వహిస్తున్నారు.

**యాప్రాల్‌లో 76 వ వారం జ్ఞనమాల**

యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఆదివారము ఉదయము 76 వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతముగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వైపీ నరసింహ బుర్కా కృష్ణ కే బాలయ్య,రామ్ చందర్ ఏపీ బాబు మాల రాజు శివకుమార్ జి కృష్ణ గోపాల్ మహేష్ కుమార్ రాము నవనీత, టైలర్ సూర్య కుమార్, శ్రీలత, స్వప్న, కింద బస్తీ నవనీత ఇంకా మహిళా నాయకులు జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు వారందరికీ అంబేద్కర్ సంఘం తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నానామ

**కౌకూర్లో 75 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 75 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో (జేబీఎస్) సలహాదారులు జి పి శ్యామ్ రావు.. దళితరత్న పోతరాజు శ్రీనివాస్. బత్తుల దుర్గా దాస్. డివిల్ సర్వేస్. మహనీయులకు పూలమాలంకరణ చేయగా. (జె బి ఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహ. కోశాధికారి మేకల రమేష్ .ఆర్ వీరన్ కుమార్. వై రవి. అంబేద్కర్ మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. దొంతు లక్ష్మీబాయి. కే పద్మిని. డి జయమ్మ .బి కోమల. భీమాల. లతా మాన్.ఎన్ సుభాషిని. మొదలగువారు పాల్గొని జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

**ఆనంద్ బాగ్ చౌరస్తాలో 199 వ వారం జ్ఞానమాల**

మల్కాజ్గిరి మున్సిపల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌ రస్తాలో 199 వ వారం జ్ఞనా మాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొలిపాక రామ్మోహన్ , రాజయ్య, భాను ప్రకాష్, సద్గుణ రావు లు పాల్గొన్నారు

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన బండి రమేష్

■ మీడియా స్వేచ్ఛను హరించే విధంగా సాగుతున్న ప్రయత్నాలను అందరూ ఖండించాలి





**కూకట్‌పల్లి, జూన్ 29, (నవభూమి ప్రతినిధి) :** మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై టీఆర్ఎస్ కార్యకర్తల దాడిని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మహాన్యూస్ కార్యాలయాన్ని సందర్శించి, సంస్థ సీఎండీ మారెళ్ళ వంశీని కలిసి జరిగిన దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఒక మీడియా సంస్థ కార్యాలయంపై ఇటువంటి దాడి జరగడం విచారకరమన్నారు. ఇది మీడియా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా భావించే మీడియాపై టీఆర్ఎస్ పార్టీ గూండాలు దాడికి పాల్పడడం వారి దౌర్జన్య రాజకీయాల చిత్తశుద్ధిని వెలగబెడుతోందిని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ హయాంలో ఇప్పటికే పలుమార్లు మహిళల ఫోన్లు ట్యాప్ చేయడం, మీడియా ఛానళ్లను లక్ష్యంగా చేసుకోవడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయని, ఇప్పుడు మళ్లీ దాడులు చేస్తూ ప్రశ్నించే గొంతును నొకే ప్రయత్నం చేస్తోంది అని అన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని దాడులు చేస్తామన్న టీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు వారి అసలైన స్వరూపాన్ని బయటపెడుతున్నాయని విమర్శించారు. ఈ దాడిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను హరించే విధంగా సాగుతున్న ప్రయత్నాలను అన్ని పత్రికలు, మీడియా సంస్థలు కలిసికట్టుగా ఖండించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్- జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో కుమ్మరి సంఘం వారు ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు హనుమంత్ రెడ్డి, ముత్యం రెడ్డి, పిట్ల కృష్ణ, మధుసూదన్, ఆకుల మధు, వీరేష్, రాజు, రమేష్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీశైలం, రాజు, రవి, కృష్ణ కుమ్మరి సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాత రథ యాత్రలో పాల్గొన్న, మాజీ డిప్యూటీ మేయర్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



**కుత్బుల్లాపూర్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి జయదీపిక ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 20%d%14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, జయదీపిక ఎస్టేట్ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

# బల్దియా అధికారుల నిర్లక్ష్యం, వీధిన పడ్డ దళిత కుటుంబం

**ఎర్రగడ్డ, జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ కార్పొరేటర్ ఒత్తిళ్లకు తలొగ్గిన బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు ఓ దళితుడి ఇంటికి తాళాలు వేసి సీజ్ చేశారు. దీంతో కోర్టును ఆశ్రయించాడు బాధితుడు. సదరు ఇంటికి వేసిన సీజ్‌ను తొలగించాలని కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చాయి. కానీ అధికారులు ఆ ఉత్తర్వులను పట్టించుకోవటం లేదు. ఫలితంగా బాధిత దళిత కుటుంబం గత 2 నెలలుగా ఉండటానికి ఇల్లు లేక వీధిన పడింది. బోరబండ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణమోహన్ దీన పరిస్థితి ఇది. 2 నెలలుగా అవస్థలు.. కృష్ణమోహన్‌కు బోరబండ డివిజన్ వినాయకరావు నగర్‌లో 75 గజాల స్థలంలో చిన్న ఇల్లు ఉంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న ఆయన అప్పు చేసి ఇంటి పునర్నిర్మాణాన్ని చేపట్టాడు. కాంగ్రెస్ వాళ్ళ కళ్లు మండాయి. కాంగ్రెస్ పార్టీలో చేరాలని డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్.. కృష్ణమోహన్‌పై ఒత్తిడి తెచ్చాడు.

# కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ జననేత పీజేఆర్ చేసిన సేవలను మరవదు

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- జనహృదయ నాయకుడు పీజేఆర్ సేవలు చిరస్మరణీయమవుతాయి
- పీజేఆర్ పేరిట ఫ్లైఓవర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం





**కూకట్ పల్లి, జూన్ 29, (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ జననేత, స్వర్గీయ పీ. జనార్దన్ రెడ్డి (పీజేఆర్) చేసిన సేవలను మరవదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కార్మికులు, పేద ప్రజల కోసం పీజేఆర్ చేసిన పోరాటాలు, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్‌లో నూతనంగా నిర్మించిన 6-లేన్ బైడైరెక్షనల్ ఫ్లైఓవర్‌కు పీజేఆర్ పేరు ఇవ్వడాన్ని పురస్కరించుకుని, ఆదివారం బాలానగర్ డివిజన్‌లోని రాజు కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీజేఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, డా. సత్యం శ్రీరంగం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ...పీజేఆర్ పేదోళ్ల దేవుడన్నారు. ప్రజల దైనందిన సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిన నాయకుడన్నారు. ఆయనకు ఈ ఫ్లైఓవర్ పేరుపెట్టడం ఆయన సేవలకు చిన్న నివాళి మాత్రమేనని తెలిపారు. హైదరాబాద్ నగరానికి, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే ప్రజలకు ఈ మల్టీ లెవల్ ఫ్లైఓవర్ ఎంతో ఉపయోగపడనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్‌పుత్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు గొట్టిముక్కల దేశాల్, సంజీవ్ రావు, యూగేందర్ రెడ్డి, ఆకుల నరేందర్, బందీగా బాలనరసింహ, మదారి శ్రీను, ప్రసన్న కుమార్, రేణుక, సాయి భారతి, రవి ముదిరాజ్, సదా గౌడ్, రవి గౌడ్, రామ్మోహన్, శ్రీనివాస్, సోను, శివ, రమణ, రవి, యుగంధర్, అనిల్, అస్లాం, శేఖర్ గజానంద్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, పీజేఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బిఆర్ఎస్‌పై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు

- మహా న్యూస్ ఛానల్‌పై దాడిని :మైనంపల్లి తీవ్రంగా ఖండించారు
- మేము తలుచుకుంటే టి న్యూస్ - నమస్తే తెలంగాణ పేపర్ నడుస్తుందా అని ప్రశ్నించారు?
- ఈ విషయంపై సీఎం సీరియస్‌గా ఎంక్వైరీ చేయించాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** మాజీ యమ్.యల్.ఏ మైనంపల్లి హనుమంత్ రావు దూలపల్లి తన నివాసం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి ఘటన ను ఖండించారు..బి.ఆర్.యస్ పార్టీ పై నిప్పులు చెలిగార్. గవర్నమెంటు లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉందనే భ్రమలోఉన్నట్లున్నారు.కెసిఆర్,కేటిఆర్,హరీష్ రావు మిమ్మల్ని మరో సారి హెచ్చరించారు,కాంగ్రెస్ పార్టీ కి ఒక చరిత్ర ఉంది,అనవసరంగా మా పార్టీ కార్యకర్తల చేతికి పని చెప్పొద్దు. మేమే తలుచుకుంటే టి న్యూస్ ఛానల్,నమస్తే తెలంగాణ పేపర్ నడుస్తుందా అని ప్రశ్నించారు సమాజానికి నాలుగో పిల్లర్ మీడియా అలాంటి మీడియా సంస్థలపై దాడులు కరెక్ట్ కాదు .బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్నపుడు మేమెంత అందులో ఇముడక పోవడానికి కారణం,ఈ మూరె? పు ఆలోచనలు,ఈ దొంగ పనులే. ఎన్నికలు జరుగుతున్నప్పుడు స్వయంగా మా కార్లలో డబ్బులు తరలించి పంచి పెట్టిన చరిత్ర మీది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతో మంది ఫోన్లను ట్యాపింగ్ చేసి,ఇంత దుర్మార్గంగా వ్యక్తిగతంగావిషయాలను తెలుసుకోవడం అనేది దుర్మార్గం భార్యాభర్తలు ఏకాంతం ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి వారిసంసారాలను విడగొట్టారు.నేను బి.ఆర్.యస్ పార్టీలో ఉండగానే నా ఫోన్,నా భార్య ఫోన్,నా కుటుంబం ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు.సిఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో సీరియస్ ఎంక్వయిరీ చేయించాలి అని కోరుకుంటున్నాకాంగ్రెస్ పార్టీలో కొంత మంది సఖ్యతను కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారు.పార్టీ వ్యవరాలు చూసే పెద్దలు దీనిపై దృష్టి సారించాలి. అనవసరంగా కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను, రెచ్చగొట్టొద్దని మరో సారి బి.ఆర్.యస్ పార్టీ నాయకులను హెచ్చరించారు

# హామ్‌స్టెక్ క్రియేటర్స్ కలెక్ట్ 2025, సృజనాత్మకతకు హైదరాబాద్ వేదిక

**హైదరాబాద్, జూన్ 29, (నవభూమి):** హామ్‌స్టెక్ కాలేజ్ వార్షిక కార్యక్రమం 'క్రియేటర్స్ కలెక్ట్ 2025' ఈ రోజు హిట్‌ఎక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో వైభవంగా జరిగింది. ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫోటోగ్రఫీ, గ్రాఫిక్ డిజైన్, మేకప్ ఆర్టిస్ట్రీ, కలినరీ ఆర్ట్స్ రంగాల్లో 800 మందికిపైగా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ వేడుకలో నిర్వహించిన ఫ్యాషన్ షోకు నీతా లుల్లా దర్శకత్వం వహించగా, ఫోటోగ్రఫీ ప్రదర్శనకు అవినాష్ గోవరికర్, గ్రాఫిక్ డిజైన్ డిస్‌ప్లేకు కైలాష్ నాయక్ సలహా ఇచ్చారు. సెలబ్రిటీ మెంటర్ల మార్గదర్శనంతో విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజా నరసింహ, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. జయంతి రెడ్డి, గౌరంగ్ షా, అర్వింద్ చెంజీ, ప్రవీణ్ పుడి తదితరులు న్యాయనిర్ణేతలుగా పాల్గొన్నారు. 5,000 మందికిపైగా సందర్శకులు ఈ సృజనోత్సవాన్ని వీక్షించారు. హామ్‌స్టెక్ సీఈఓ



అజితా రెడ్డి మాట్లాడుతూ, "ఇది ప్రతిభకు అవకాశాల వేదిక. పరిశ్రమ, కళల ప్రపంచం ఎదురుచూస్తున్న కొత్త టాలెంట్ ఇక్కడ కనిపించింది" అని పేర్కొన్నారు. సృజనాత్మకత, నూతన ఆలోచనలు, యువత శ్రమకు అద్దంపట్టిన ఈ వేడుక, హైదరాబాద్ సాంస్కృతిక రంగానికి ఒక కొత్త ఒరవడిని తీసుకొచ్చింది

## సహజవనరులైన సోలార్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి,)** కొంపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన క్రిసోల్ సోలార్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జోగు రామన్న గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సహజ వనరులైన సౌరవిద్యుత్‌ను అందరూ వినియోగించుకోవడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మన ఆరోగ్య కాపాడుకోవడం మన చేతిల్లోనే ఉంది..





**కుత్బుల్లాపూర్ - జూన్ 29:(, నవభూమి ప్రతినిధి)** రిచ్ హాస్పిటల్ బాచుపల్లి వారి ఆధ్వర్యంలో 3కే రన్ కార్యక్రమని ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసిబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లీ పరిధిలోని రీచ్ హాస్పటల్ నిర్వహిస్తున్న 3కే రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో అన్న అవగాహన కల్పిస్తూ వందలాది మందిని ఒక చోట చేరి, ఎంతో ఉత్సాహంతో కలిసి నడుస్తూ అందరికి ఒక నూతనోత్తేజాన్ని కల్పిఇస్తున్నారు అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీచ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్లు చంద్రకిరణ్, సృజన రెడ్డి, అక్షయ్, నవనీత, తిరుపతి, స్థానికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

- మహిళా యువజన రాష్ట్ర అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక నియామకం
- రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం స్వీకరణ
- గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం కృషి చేస్తా: బొమ్మ ప్రవల్లిక



**కీసర, జూన్ 27,(నవభూమి న్యూస్):** గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లికను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి. రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కలసాని సంజయ్ రెడ్డి లు హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లోనీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొమ్మ ప్రవల్లికను తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కి ప్రపంచవ్యాప్తంగా 50 లక్షలకు పైగా అభిమాన గణం ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను ప్రపంచ, దేశ రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీ ఆనాడే మహిళలకు పెద్దపీట వేశాడని మహిళలకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత జాతిపిత గాంధీజీదే అని గున్న రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ ప్రవల్లిక మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతపరిచి, గాంధీజీ చేసిన త్యాగాలను ప్రజలందరికీ విస్తృత పరుచుతానని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తోని పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి గాంధేయవాదాన్ని తీసుకెళ్లి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్తానని ప్రవల్లిక పేర్కొన్నారు. నాకు సహకరించిన పెద్దలు గున్న రాజేందర్ రెడ్డి, ప్రాణాల ప్రభాకర్ రెడ్డి, కలసాని సంజయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, స్టేట్ కోఆర్డినేటర్, ప్రభాకర్ గాంధారి, రాష్ట్ర అధికార ప్రతినిధి, రవితేజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా లక్కాకుల వేణుగోపాల్, శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్- జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధిచేసిన పార్కును బిఆర్ఎస్పార్టీవిప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కుఅభివృద్ధిపనులుచేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023 లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణకుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిగూడలో అక్రమణలకు చెక్ 1533 గజాల పార్కు స్థలానికి విముక్తి

**జూబ్లీహిల్స్, నవభూమి-** కాలనీ వాసుల సామూహిక అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని కాజేసేందుకు యత్నించిన వారి నుంచి సదరు స్థలానికి హైడ్రా అధికారులు విముక్తి కల్పించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఖైరతాబాద్ సర్కిల్ ఎల్లారెడ్డిగూడలో సాయి సారథి నగర్ కాలనీ వాసుల దశాబ్దాల పోరాటంతో ఎట్టకేలకు కోట్లాది రూపాయల స్థలం కబ్జా చెర వీడింది. మధురా నగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డి గూడలో 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో 35 ప్లాట్ల లేఔట్‌తో సాయి సారథి నగర్ ఏర్పాటైంది. ఈ లేఔట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్కు స్థలాన్ని మాత్రం అలాగే వదిలేశారు. కాగా కాలనీలో పార్కు స్థలంగా చూపిన 1533 గజాల స్థలాన్ని స్థానికంగా నారాయణ ప్రసాద్ వారసులు షెడ్లు వేసి తమ ఆధీనంలో ఉంచుకోవడంతో పాటు అక్రమంగా ఇంటి నెంబర్లు సైతం తెచ్చుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సాయి సారథి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాను ఆశ్రయించి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు సమస్య పరిష్కారం అయింది.

# మోడి ప్రభుత్వం అప్రకటిత విధానాలను అమలు పరుస్తుంది

## సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు వీరయ్య

## ప్రగతి నగర్ సిపిఎం ఆత్మీయ సమ్మేళనం







**కుత్బుల్లాపూర్ - జూన్ 29: (నవభూమి ప్రతినిధి)** సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యుల సానుభూతిపరుల ఆత్మీయ సమ్మేళనం ప్రగతి నగర్ లోని మల్టీపర్పస్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ నాయకులు ఎస్ వీరయ్య , ప్రగతి నగర్ మాజీ సర్పంచ్ శ్రీ దయాకర్ రెడ్డి , ప్రగతి నగర్ మొట్టమొదటి సర్పంచ్ ఆర్ శ్రీరాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సిపిఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి వెంకట రామయ్య అధ్యక్షత వహించారు. సమ్మేళనాన్ని ఉద్దేశించి సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. 1975 సంవత్సరం జూన్ 25వ తేదీన దేశంలో ఎమర్జెన్సీని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీనాయకత్వాన ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందన్నారు. మానవ హక్కుల్ని హరించి ప్రతిపక్ష నాయకులను నిర్బంధించి జైళ్లలో పెట్టి అణచి వేసిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అప్రకటిత అత్యవసర పరిస్థితులను అమలు చేస్తుందన్నారు. మోడీ మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుపరుస్తూ భారతదేశ కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే విధంగా అనేక చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. కావున దేశ ప్రజానీకం ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీ శ్రేణులకు భారతదేశాన్ని రక్షించుకునే బాధ్యత మనపై ఉందని తెలియజేశారు. వినూత్నమైన పద్ధతుల్లో ప్రజలకు అనేక రూపాల్లో సేవా కార్యక్రమాలు రూపొందించుకొని ప్రజలకు చేరువ కావాలని, అదే విధంగా స్థానిక సమస్యను గుర్తించి పోరాటాలు నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ అవసరం దేశానికి ఎంతైనా ఉందని గుర్తు చేశారు. డి. దయాకర్ రెడ్డి , ఆర్ శ్రీరాములు మాట్లాడుతూ సిపిఎం పార్టీ శ్రేణులు ఒక టీం గా పనిచేసే ప్రగతినగర్ నిర్మాణాన్ని దేశంలోనే అత్యున్నతమైన పంచాయితీగా అభివృద్ధి చేసామన్నారు. నిత్యం ప్రజలతో సంబంధాలు పెట్టుకుని వారి సమస్యల పట్ల అవగాహనతో పరిష్కారం దిశగా పనిచేశామన్నారు. పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి1600 మంది అనాథ పిల్లలకు నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉచితంగా,వసతి విద్యను అందిస్తున్నామన్నారు. కొంతమంది ఉత్సాహవంతులైన పిల్లలను పై చదువులు కూడా ఉచితంగా చదివిస్తున్నామని చెప్పారు. పీపుల్స్ హాస్పిటల్ ప్రగతి నగర్ లో ఏర్పాటు చేసి అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు . ప్రగతినగర్ లోని పార్టీ శ్రేణుల ప్రజానీకం యొక్క మద్దతు సహకారం ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ సిహెచ్ కృష్ణారావు సుందరయ్య భవన్ కేంద్రంగా నిర్వహించే సేవా కార్యక్రమాల సమన్వయ బాధ్యులు మాట్లాడి వందన సమర్పణ చేశారు. అదేవిధంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అనేకమంది వారి యొక్క సూచనలు అభిప్రాయాలు చేశారు. భవిష్యత్తులో ప్రగతినగర్ అభివృద్ధికి అందరం కంకణబద్ధులం కావాలని సమైక్యంగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు ఆర్ సంతోష్ బాచుపల్లి మండల కమిటీ నాయకులు ఎం చంద్రశేఖర్ బాల వెంకటేశ్వరరావు కృష్ణయ్య సూర్య ప్రకాష్ ప్రగతి నగర్ అభివృద్ధిలో భాగస్వాములైన మల్లయ్య చారి, శంకర్రావు, వెంకటరాజ మల్లేష్ నరేష్ ప్రవీణ్ మాధవి బాలాపీరు తదితరులు పాల్గొన్నారు

# భారత్ దేశ భూమి జాతీయం చేయాలి

## ఆది బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం

### ■ మేడ్చల్ సిపిఎం చింతల యాదయ్య





**మేడ్చల్ - జూన్ 29:(నవభూమి ప్రతినిధి)** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 220వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్య అతిథిగా చింతల యాదయ్య (సీనియర్ నాయకులు, సీపీఎం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, యాదయ్య మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. డా బాబాసాహెబ్ అంబెద్కర్ భూమిని జాతి చేయాలి అని చెప్పారు, అందరికి ఓటు హక్కు ఇచ్చారు, మహిళా స్వతంత్ర ప్రదాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, కార్మిక హక్కుల ప్రధాత ఇలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుండా మనిషికి స్వేచ్ఛ జీవిగా బ్రతికేవారు కాదు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కారు, భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా.బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారు. ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 18 డిగ్రీలు చదివి, ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం శాశ్యశాలమంగా ఉంది అని తెలియజేసారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.బాబాసాహెబ్ అంబెద్కర్ పీపుల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి నేటికీ 80 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఈరోజు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆ సంస్థ ముఖ్య ఉదేశ్యం తెలియజేసారు. 1945న పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించాడు. 'పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ యొక్క లక్ష్యం కేవలం విద్యను ఇవ్వడమే కాదు, మేధో, నైతిక సామాజిక ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించే పద్ధతి. నేడు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ మహారాష్ట్రలోని ప్రీమియర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఒకటి, నాణ్యమైన విద్యను అందించే సేవను అందించడానికి కట్టుబడి ఉంది. సమాజం పట్ల తన నిబద్ధతను కొనసాగించడానికి విద్య, శిక్షణ పరిశోధనల ద్వారా గ్రామీణ ప్రజానీకానికి సామాజిక పరివర్తన అభ్యున్నతి కోసం సమాజం తన దృక్పథంతో పనిచేస్తోంది, అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేస్తుంది, తద్వారా వారు వారి కలలను వాస్తవంలోకి మార్చగలరు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ టీమ్ స్పిరిట్తో, అంకితభావంతో, చిత్తశుద్ధితో ఉత్సాహంతో మనల్ని సమాజాన్ని మొత్తంగా నిర్మించుకోవడానికి అధిక అర్హత కలిగిన అధ్యాపకుల బృందం సహాయంతో పని చేస్తోంది. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అవసరమైన దానికంటే ఎక్కువ ఇవ్వడం, నిర్వచించిన నిబంధనలకు మించి రాణించడం అన్ని అంచనాలకు మించి విజయం సాధించడంపై నమ్మకం ఉంచుతుంది. జీవితకాలంలో మేధో వికాసాన్ని కొనసాగించడానికి మారుతున్న సమాజ అవసరాలకు దోహదపడేలా విద్య శిక్షణ సాధనాలను విద్యార్థులు అందించారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ 12 విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలను నడుపుతోంది, వీటిలో 6 ముంబై విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి, 5 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్మరాత్వాడావిశ్వవిద్యాలయానికిఒకటిపూణేవిశ్వవిద్యాలయానికి విశ్వవిద్యాలయ విద్యను అందిస్తున్నాయి. 30,000 మంది విద్యార్థులు వీరిలో 15 వేలకు పైగా అండర్ ప్రివిజెడ్ తరగతులకు చెందినవారు. ఇవి కాకుండా, సొసైటీ అనేక ఉన్నత పాఠశాలలు, డిప్లొమా ఇన్స్టిట్యూట్స్ హాస్టళ్ళను నడుపుతుంది. సాధారణంగా పేద ప్రజలకు విద్యను అందించడానికి ముఖ్యంగా భారతీయ జనాభాలోని ఎస్సీ, ఎస్టీ ఓబిసి బలహీనమైన వర్గాలకు సొసైటీ ఒక శక్తివంతమైన మర్రి చెట్టులా వ్యాపించింది, అనేక రకాల విద్యాసంస్థలు దాని లో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. రోజు సూక్తి చెప్పారు లలిత్ ప్రసాద్ రావు: మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్ అద్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, కె.నర్సింగ్ రావుఅద్యక్షులు, గంగాపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), ఎన్ సబిత, కడమంచి యాదగిరి, కె గణేష్, సి శ్రీకాంత్ గౌడ్, పి శ్రీనివాస్, ఇ జగదీష్, బోడు నర్సింగ్ రావు, బి గణేష్ గౌడ్, ఇ విష్ణు, సి నిఖిల్, సి ఉపేందర్, జె అఖిల్, బి యాకేశ్, లలిత్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ సేవలను స్మరించిన కాంగ్రెస్ నేతలు

### ■ బాలానగర్‌లో పీజేఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన నేతలు





**కూకట్‌పల్లి, జూన్ 29, (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి, సీఎల్పీ నాయకుడు పి. జనార్దన్ రెడ్డి (పీజేఆర్) సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన విగ్రహానికి బాలానగర్ లో పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల గచ్చిబౌలి ఫ్లైఓవర్ ఔటర్ రింగ్ రోడ్డుకు పీజేఆర్ పేరు ప్రభుత్వం తరఫున ఖరారు చేయడాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి రమేష్ మాట్లాడుతూ...పీజేఆర్ ఒక కార్మిక నాయకుడిగా, ప్రజల సమస్యల పట్ల కట్టుబాటు కలిగిన నేతగా నిరంతరం ప్రజల్లో ఉండేవారన్నారు. అన్నా అంటే నేనున్నా' అన్న భావంతో పేదల పక్షాన గళమెత్తిన విప్లవాత్మక నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నేతలు, యువజన నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పీజేఆర్ ఆశయాలపై చర్చిస్తూ, వారి సేవలను కొనసాగించాలన్న సంకల్పంతో కార్యకర్తలు ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.